# Central Jal Shakti Abhiyan nodal officials team visit to KVK Gaddipally

Central Jal Shakti Abhiyan monitoring team lead by Shri Marchang Worthing, Director of Education and Shri RK Nema, Scientist, NIH HQ Roorkee and other district officials team have visited KVK Gaddipally on 07/07/2022 and reviewed Jal Shakti Abhiyan activities. As part of this program, chief guest Director of Education, Shri Marchang Worthing, inaugurated the agricultural exhibition organized at KVK and interacted with the scientists. Later, he spoke about various water conservation activities such as restoration of traditional and other water bodies/tanks, reuse and recharge structures, watershed development. Later Shri RK Nema, Scientist, NIH HQ Roorkee advised all of them to come forward to take care of village tanks and try to capture each and every drop of rainwater through water harvesting structures. KVK incharge Program Coordinator Sri. B Lavakumar briefed about the importance of water, Jalashakti Abhiyan programs to increase water resources, importance of ground water table, various programs undertaken by KVK in terms of agricultural development due to increase in water resources. Later, the nodal officials visited various demonstration fields in KVK. In this program DRDA Additional PD Dr P Pentaiah explained the importance of water in day today life. In this program Praveen Kumar HR Manager, DRDA, Habib, APRO, KVK Scientists D Naresh, Ch. Naresh, A. Kiran, D. Adarsh, N Sugandhi, Dr. T. Madhuri, and Prabhakar, Ram Reddy, Krishna, Srinu and 50 B.Sc Agriculture students were participated.










## Press Clippings

### కేవీకేని సందర్శించిన కేంద్ర జలశక్తి అభియాన్ నోడల్ అధికారుల బృందం



గరిడేపల్లి, జూలై 7(ప్రజాతంత్ర): జల్ శక్తి అభియాన్ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న కేంద్ర జల శక్తి బృందం శ్రీ మర్వాంగ్ వర్తింగ్, డైరక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ మరియు శ్రీ ఆర్కె నీమా, సైంటిస్ట్ రూర్కీ ఇతర అధికార బృందం మండలంలోని గడ్డిపల్లి కేవీకే ను గురువారం సందర్శించి జల్ శక్తి అభియాన్ కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఈ కార్ర్యమంలో భాగం ముఖ్య అతిథిగా హాజరైన డైరక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ శ్రీమర్వాంగ్ వర్తింగ్ కె.వి.కె లో ఏర్పాటు చేసిన వ్యవసాయ ప్రదర్శన ను ప్రారంభించి, వివిధ ప్రదర్శనలను తిలకించి శాస్త్రవేత్తలతో ముచ్చటించారు. అనంతరం అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ పద్ద ప్రతి చుక్క నీటిని సంరక్షించుకోవటము ఇతర నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే సాంప్రదాయ మరియు ఇతర నీటి వనరులు/ట్యాంకుల పునరుద్ధరణ, పునర్వినియోగం మరియు రీఛార్జ్ నిర్మాణాలు, వాటర్‌షెడ్ అభివృద్ధి వంటి వివిధ నీటి సంరక్షణ అంశాలపై వివరించారు. ఈ కార్ర్యమంలో భాగం పంచ్చేసిన ఆర్కె నేమా సైంటిస్ట్ రూర్కీ మాట్లాడుతూ నీటి సంరక్షణ కార్యక్రమం అమలును వేగవంతం చేయడానికి సమీకృత విధానాన్ని అవలంబించాలని, వర్షపు నీటి సంరక్షణ, చెరువులు, గ్రామ ట్యాంకుల సంరక్షణ కోసం పని చేయడానికి అందరూ ముందుకు రావాలని సూచించారు. తదుపరి కేవీకే ఇన్చార్జి ప్రోగ్రాం కో ఆర్డినేటర్ బి లవకుమార్ మాట్లాడుతూ నీటి ప్రాముఖ్యత, నీటి వనరులు పెంచటానికి చేపట్టే కార్యక్రమాలు, గ్రౌండ్ వాటర్ టేబుల్ యొక్క ప్రాముఖ్యత, నీటి వనరులు పెరగడం వలన వ్యవసాయ అభివృధి అంశాలలో కేవీక్ చేపట్టిన వివిధ కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం కెవికెలోని వివిధ ప్రదర్శిన క్షేత్రాలను నోడల్ అధికారులు సందర్శించారు. కార్యక్రమంలో డిఆర్డిఏ అడిషనల్ పీడి డా పీ పెంటయ్య జల్ శక్తి అభియాన్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ అడిషనల్ పీడి డా పీ పెంటయ్య, ప్రవీణ్ కుమార్, హెచ్ఆర్ మేనేజర్, ఏపీఆర్ఓ హబిబ్, కేవీకే శాస్త్రవేత్తలు డి నరేశ్, నరేశ్, ఏ.కిరణ్, డి.ఆదర్శ్, యన్ సుగంధి, డా టీ మాధురి, ప్రభాకర్, రామ్ రెడ్డి, కృష్ణ, శ్రీను, 50 మంది బిఎస్సి అగ్రికల్చర్ విద్యార్థులు పాల్గొన్నారు.

### ప్రతి నీటిబొట్టు అమూల్యమైందే..

గరిడేపల్లి, న్యూస్‌టుడే: నేలపై పడిన ప్రతి నీటిచుక్క అమూల్యమైన సంపదని, వాటిని సంరక్షించుకోవాలని కేంద్ర జలశక్తి బృంద సభ్యులు మర్వాంగ్ వర్తింగ్, నేనా పేర్కొన్నారు. జలశక్తి అభియాన్ బృంద సభ్యులు గురువారం గడ్డిపల్లి కేవీకేను సందర్శించి శాస్త్రవేత్తలతో సమీక్ష నిర్వహించారు. నీటిని ఒడిసిపట్టి రక్షించుకోవడంలో అనేక మార్గాలున్నాయని సాంప్రదాయ పద్ధతులు, చెరువుల పునరుద్ధరణ, పునర్వినియోగం, రీచార్జ్ నిర్మాణాలు, వాటర్‌షెడ్‌ల అభివృద్ధి వంటివి నీటి సంరక్షణకు దోహదపడతాయన్నారు కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ లవకుమార్, ఏపీడీ పెంటయ్య, ప్రవీణ్‌కుమార్, ఏపీఆర్వో హబీబ్ పాల్గొన్నారు.

**సూర్యాపేట పట్టణం:** జలశక్తి అభియాన్ ద్వారా చేపట్టిన పనుల్లో ప్రగతి కనిపిస్తోందని కేంద్ర జలశక్తి బృందం సభ్యులు మర్వాంగ్ వర్తింగ్, ఆర్‌కే నీమా అన్నారు. కలెక్టరేట్‌లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డితో కలిసి మాట్లాడారు. వర్షం నీటి నిల్వతో చేపల పెంపకం చేపట్టవచ్చునన్నారు. తోటలకు డ్రిప్‌తో నీరు అందుతుందన్నారు. వర్షం నీటిని నిల్వ చేసి భావితరాలకు నీటి ఎద్దడి తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కలెక్టరేట్‌లో జలశక్తి కేంద్రాన్ని సందర్శించి ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, జడ్పీ సీఈవో సురేష్, డీఆర్డీవో కిరణ్‌కుమార్, డీఎఫ్‌వో ముకుందారెడ్డి, డీపీవో యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

**పెన్‌పహాడ్:** అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కేంద్ర జలశక్తి బృందం సభ్యులు మర్వాంగ్‌వర్తింగ్, ఆర్‌కే నీమా అన్నారు. అనంతారంలో పల్లెప్రకృతి వనం, నర్సరీ, వైకుంఠధామం, సెగ్రిగేషన్ షెడ్లు, క్రాస్‌రోడ్డు వద్ద వ్యవసాయక్షేత్రంలో పంట కుంటను పరిశీలించారు. అదనపు పీడీ పెంటయ్య, హెచ్‌ఆర్ మేనేజర్ ప్రవీణ్‌కుమార్, ఎంపీడీవో వెంకటాచారి, ఎంపీవో నరేష్, ఉద్యాన అధికారి జగన్, ఏపీవో రవి, ఈసీ ఏకస్వామి, కార్యదర్శి రాజేష్ పాల్గొన్నారు.



గడ్డిపల్లి కేవీకేలోని క్షేత్రాలను సందర్శిస్తున్న కేంద్రజలశక్తి బృందం, తదితరులు